**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 03 ఫిబ్రవరి, 2023.**

**అంత:రాష్ట్ర వివాదాలు పెంచే బిజెపి కుట్రకు సిపిఐ(యం) ఖండన**
**తుంగభద్ర ఆయకట్టు ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

తాజా కేంద్ర బడ్జెట్‌లో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రు.5,300 కోట్లు కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అంత:రాష్ట్ర వివాదాలను సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనే కుట్రపూరిత వైఖరిని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో అప్పర్ భద్రకు కేటాయింపులు ప్రకటించిన అనంతరం కృష్ణా, తుంగభద్ర ఆయకట్టులో గల ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు నీటి లభ్యత విషయమై ప్రజల్లో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే తుంగభద్ర ఎగువ కాలువ, దిగువ కాలువ, ఆర్‌డిఎస్‌ఎస్, కెసి కెనాల్ ఆయకట్టులకు నీరందక పంటలు ఎండిపోవడం, కాలువ చివర ప్రాంతాలు బీడుగా మిగిలిపోతున్న నేపథ్యంలో కరువు పీడిత రాయలసీమ ప్రజానీకం కేంద్ర ప్రభుత్వ ప్రకటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలు సైతం కేంద్రం పట్టించుకోకుండా కర్నాటక ఎన్నికల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను దెబ్బతీయడం గర్హనీయం. నదీ జలాల ట్రిబ్యునళ్ళు ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు కేటాయించిన నీళ్ళు గ్యారెంటీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలి. ఇందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి తగు చర్యలు తక్షణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి